క్లుప్తంగా

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి



మాచారెడ్డి: రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సూచించారు. పాల్వంచ మండలం బండరామేశ్వర్‌పల్లిలో శనివారం గ్రోమోర్ కంపెనీ నిర్వహించిన రైతు సంబురాల కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రసాయన ఎరువుల వాడకంతో అనర్థాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో అనిల్, పొన్నాల వెంకటరెడ్డి, తోట బాలరాజు, వడ్ల నరసింహ చారి, సురేశ్, శ్రీనివాస్, సామగంజి నరేశ్, దాసరి నారాయణ, సంధ్య, కట్ట భాస్కర్‌రెడ్డి, బాలనర్సు, హేమలత బాలయ్య, వెంకట్, నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

జనగామలో పశువైద్య శిబిరం



బీబీపేట: మండలంలోని జనగామలో శనివారం మండల పశువైద్యాధికారి హేమశ్రీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకుడు అబ్దుల్ మాజీద్ మాట్లాడుతూ.. పాడి రైతులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో 38 గేదెలు, 12 ఆవులకు చికిత్స చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాంచందర్, డాక్టర్ భగవాన్ రెడ్డి, సూపర్‌వైజర్ కృష్ణ, గోపాల మిత్రలు విజయ్, రాము, సిబ్బంది శ్రీరాం, రాజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి



కామారెడ్డి టౌన్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, మల్లిక, నీలిమ, విజయ, ఫార్మసిస్టులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్ అమలుకు డిమాండ్ చేయండి



కామారెడ్డి అర్బన్: రైతుల సమస్యలపై శాసనసభలో గళం వినిపించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు శనివారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని శాసనసభలో ప్రశ్నించాలని కోరారు. కార్యక్రమంలో పైడి విఠల్‌రెడ్డి, ఎ ఆనందరావు, శంకర్‌రావు, వెంకట్‌రెడ్డి, నగేశ్, ఎల్ భాస్కర్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతోంది. ఆయా వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుంచి మున్సిపల్ అధికారులు, సిబ్బంది సర్వే చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ



ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో, రోడ్డు పక్కన ఉన్న అనాథలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌వాయిలో భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న అధికారులు



నాగిరెడ్డిపేటలో ప్రత్యేకాధికారిణి ఎస్ఎన్‌వీ రత్నం



లింగంపేటలో ఎంపీడీవో నరేశ్



నస్రుల్లాబాద్‌లో భోజనం చేస్తున్న అధికారులు



కుప్రియాల్‌లో మాట్లాడుతున్న అధికారులు

విద్యార్థుల ఉన్నతి కోసమే కామన్ డైట్

- కామన్ డైట్ ప్రారంభోత్సవంలో అధికారులు, ప్రజాప్రతినిధులు



భిక్కనూరులో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి



ఎల్లారెడ్డిలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అడిషనల్ కలెక్టర్ విక్టర్

సాక్షి, నెట్‌వర్క్: ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కలగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ లంచ్ కార్యక్రమాన్ని చేపట్టిందని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, పాఠశాలల్లో నూతన కామన్ డైట్ లంచ్ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ప్రారంభించారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదవాలని సూచించారు. పలు చోట్ల మారిన డైట్ మెనూను అధికారులు తల్లిదండ్రులతో కలిసి ప్రారంభించారు. మారిన మెనూ వివరాలు చూసి తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



గాంధారిలో డీఈవో నిఖిత



బాన్సువాడలో సబ్ కలెక్టర్ కిరణ్మయి



దోమకొండలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్



అచ్చంపేటలో కూరలను పరిశీలిస్తున్న తహసీల్దార్ సవాయిసింగ్



నిజాంసాగర్‌లో ఎంఈవో అమర్‌సింగ్



తాడ్వాయిలో మండల ప్రత్యేకాధికారి రాజారాం

పాదయాత్రగా వెళ్లి ఆలయాలను సందర్శించి..

నాగిరెడ్డిపేట: మార్గశిర మాసాన్ని పురస్కరించుకొని మండలంలోని మాల్తుమ్మెద గ్రామానికి చెందిన సుమారు 150మంది భక్తులు శనివారం పాదయాత్రతో బయల్దేరి గ్రామంలోని ఆలయాలతోపాటు మెదక్ జిల్లాలోని పలు ఆలయాలను సందర్శించారు. గ్రామంలోని వేంకటేశ్వర ఆలయం నుంచి మెదక్ జిల్లా మాత్తాయికోటలో ఉన్న సిద్ధిరామేశ్వరాలయం వరకు గ్రామస్తులు పాదయాత్ర చేట్టారు. ఇలా ప్రతి ఏడాది చేపడతామని, కాలనడకన ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తే గ్రామానికి మంచి జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు బారాది నరేందర్‌రెడ్డి, నాయికోటి రాములు, కర్రె పెంటయ్య, చాకలి రాములు, బైండ్ల మోహన్, చాకలి ఏసులు, మహిళలు, చిన్నారులు ఉన్నారు.



కాలినడకన ఆలయాల సందర్శనకు వెళ్తున్న మాల్తుమ్మెద గ్రామస్తులు

ఐదో రోజు కొనసాగిన సమ్మె

కామారెడ్డి టౌన్: తమ డిమాండ్లను పరిష్కరించాలని చేపడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె శనివారంతో ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపడుతున్న సమ్మె శిబిరంలో ఉద్యోగులు చెవిలో పువ్వు పెట్టుకుని, మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అనంతరం జనగామ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మెసెంజర్ మారుపెల్లి యాకయ్య మృతిపై శిబిరంలో ఉద్యోగులు ఆయన చిత్రపటం ముందు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సంపత్, వాసంతి, హరిప్రియా, కాళిదాస్, శైలజ, వనజ, గంగప్రసాద్, దినేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

జాతీయ లోక్ అదాలత్‌లో 1003 కేసులు పరిష్కారం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 1003 కేసులు పరిష్కారమైనట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక రాజీ చేసుకోదగ్గ కేసులను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. వీటిలో పీటీ కేసులు 903, క్రిమినల్ కేసులు 81, సైబర్ నేరాలు 11, ఆబ్కారి, కుటుంబ తగాదాలకు సంబంధించి 8 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీద్, న్యాయవాదులు సాయిబాబా, పండరి, గోపాల్‌రావు, సీఐ రవీందర్‌నాయక్, ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్, ఎస్సై మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి హారిక

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంసాగర్: మహమ్మద్‌నగర్ మండలంలోని ముగ్దుంపూర్ సబ్‌స్టేషన్‌లో 11 కేవీ నాలుగు ఫీడర్లకు కొత్త టవర్ల నిర్మాణం చేపడుతున్నందున ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో అధికారులు శనివారం పేర్కొన్నారు. ముగ్దుంపూర్, గాలీపూర్, గిర్నితండా, దూప్‌సింగ్‌తండా, తెల్గాపూర్, సింగితం జీపీలతో పాటు శేర్‌ఖాన్‌పల్లి గ్రామానికి విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని రైతులు, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేడు పట్టణంలో గోరక్ష మహాపాదయాత్ర

కామారెడ్డి అర్బన్: గోరక్షణ, దేశప్రజల రక్షణ కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన మహాపాదయాత్ర ఆదివారం ఉదయం కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఎ నిత్యానందం శనివారం తెలిపారు. ఉదయం 8 గంటలకు స్థానిక కొత్తబస్టాండ్ గణపతి ఆలయం నుంచి అయ్యప్ప ఆలయం వరకు మహాపాదయాత్ర ఉంటుందని అన్నారు.

17న దివ్యాంగుల చలో హైదరాబాద్

కామారెడ్డి టౌన్: దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిప్ప దుర్గాప్రసాద్ శనివారం పేర్కొన్నారు. దివ్యాంగులకు రూ.6వేల పింఛన్, ఉచిత రవాణ సౌకర్యం, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈశ్వర్, నితీశ్ రెడ్డి, రంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆవాసాలకు విద్యుత్ సౌకర్యం

కామారెడ్డి అర్బన్: ఎస్టీఎస్‌డీఎఫ్ నిధుల కింద జిల్లాలో 29 గిరిజన ఆవాసాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించినట్టు ఎస్ఈ ఎన్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 30 గిరిజన ఆవాసాల్లో 29 పూర్తి చేయగా అటవీశాఖ అనుమతి లభించనందున జాప్యం అవుతుందని ఎస్ఈ పేర్కొన్నారు. విద్యుత్ లైన్లు వేయలేని గిరిజన ప్రాంతాలకు సోలార్ విద్యుత్ కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

కొనసాగుతున్న చెరుకు క్రషింగ్

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ కొనసాగుతోంది. శుక్రవారం నాటికి లక్షా38వేల16 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు శనివారం తెలిపారు. పర్మిట్ల ఆధారంగా చెరుకును గానుగకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం

సదాశివనగర్: మండలంలోని అన్ని గ్రామాలకు బీజేపీ బూత్ కమిటీలను ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని బూత్ నంబర్ 59కి ధర్మారెడ్డి, బూత్ నంబర్ 60కి కటికె మహేశ్, 61కి బాయికాడి నారాయణను నియమించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చక్రధర్‌గౌడ్, రవీందర్ రావు, లింగారావు, సంకరి విఠల్, నాయిని మహిపాల్ యాదవ్, భాస్కర్‌రెడ్డి, పోలబోయిన సాయిలు, జైపాల్ రెడ్డి, గంగాధర్ రావు, వడ్ల రాజమౌళి, సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆత్మగౌరవ సభకు తరలిన కురుమలు

కామారెడ్డి రూరల్: హైదరాబాద్‌లో విద్యార్థి వసతి గృహ ట్రస్ట్ భవన ప్రారంభోత్సవం, కుర్మ ఆత్మ గౌరవ సీఎం సభకు కామారెడ్డి పట్టణం, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కుర్మలు పెద్ద ఎత్తున శనివారం తరలివెళ్లారు. కుర్మ కులస్తులు, నాయకులు ఉన్నారు.

రామారెడ్డి మండలం నుంచి..

రామారెడ్డి: హైదరాబాద్‌లో కోకాపేటలో శనివారం నూతనంగా నిర్మించిన దొడ్డి కొమురయ్య కుర్మ ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా కుర్మలు బయలుదేరి వెళ్లారు. నాయకులు జీర్ల మహేశ్, చెలిమేటి గంగాధర్, కందూరి సుమన్, పల్లె మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ అందించాలి

కామారెడ్డి అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి ప్రభుత్వం బెనిఫిట్స్ చెల్లించకపోవడం సిగ్గుచేటని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ ఆరోపించింది. శనివారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి హన్మంత్‌రెడ్డి మాట్లాడారు. రిటైర్డ్ అయిన వారికి కమ్యూటేషన్, గ్రాట్యుటీ, జీపీఎఫ్ చెల్లింపులు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, జీఎల్ఐ, జీఐఎస్‌ల చెల్లింపులు నెలల తరబడి చేయనందున ఆందోళన చెందుతున్నామన్నారు. సమావేశంలో విజయరామరాజు, శంకరయ్య, నర్సింహారెడ్డి, సత్తయ్య, రవీందర్, సత్యనారాయణ, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన



బీబీపేట: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నర్సరీని ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్ శనివారం పరిశీలించారు. మొక్కల పెంపకానికి ఎర్ర మట్టిని వాడాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మొక్కలు పెంచాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట కార్యదర్శి రమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ ఉన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి



ర్యాలీని ప్రారంభిస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ: అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించే దొడ్డి కొమురయ్య కురుమ సంఘ భవనం ప్రారంభోత్సవానికి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని ఆగ్రో చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు ప్రోత్సహిస్తోందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నార్ల సురేశ్, అంజిరెడ్డి, గంగుల గంగారాం, నర్సగొండ, పర్వగొండ, విఠల్, సాయిలు యాదవ్ తదితరులు ఉన్నారు.

సన్మానం



భిక్కనూరు: యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీరాం వెంకటేశ్‌ను జంగంపల్లి యువజన కాంగ్రెస్ నేతలు శనివారం సన్మానించారు. పార్టీ పటిష్టానికి కార్యకర్తలు కృషి చేయాలని వెంకటేశ్ కోరారు. కార్యక్రమంలో జంగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీరుడి బాబు, మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్, మాజీ ఎంపీటీసీ రామస్వామి, బాలయ్య, రవి, కార్తీక్, అమీన్, ప్రవీణ్, రమేశ్ పాల్గొన్నారు.

గోరక్ష మహాపాదయాత్రకు ఘన స్వాగతం



సదాశివనగర్: గోరక్ష కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన మహా పాదయాత్ర శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా మహా పాదయాత్ర చేస్తున్న వారికి అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో రాజు, జనగామ రాజు, బత్తుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని పాదయాత్ర

గాంధారి: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావుకు మంత్రి పదవి రావాలని కోరుతూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని భోగేశ్వరాలయం నుంచి పోతంగల్ కలాన్ శివారులో ఉన్న బుగ్గరామేశ్వరాలయం వరకు శనివారం పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న నాయకులు

ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కాలి

రాజంపేట: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు మంత్రి పదవి దక్కాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు సుభాష్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న తమ ఎమ్మెల్యేకు సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి పదవి కేటాయించాలని కోరారు.

కలెక్టర్‌కు వినతి



పెద్దకొడప్‌గల్: రైతులకు రుణ మాఫీ జరిగేలా చూడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నూతన కామన్ డైట్ ప్రారంభ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్‌ను పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని వ్యవసాయ సహకార సంఘంలో 1217 మందికి రుణాలు ఉండగా 804 మందికి రుణమాఫీ కాలేదన్నారు. విచారణ చేపట్టి రైతులకు రుణమాఫీ జరిగేలా చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మోహన్, సంజీవ్, పండరి బస్వరాజ్ దేశాయ్ తదితరులు ఉన్నారు.

సమస్యల కోసం పోరాటం చేస్తా



బాన్సువాడ: పట్టభద్రుల సమస్యల కోసం పోరాటం చేస్తానని బీఆర్ఎస్ నాయకుడు రాజారాం యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని సాయికీర్తి జూనియర్ కళాశాలలో ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రైవేటు కళాశాలలకు రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించేలా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని, ప్రైవేటు ఉద్యోగులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పింఛన్ సౌకర్యం కోసం పోరాటం చేస్తానని అన్నారు. పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జుబేర్, మోచీ గణేశ్, రమేశ్‌యాదవ్, ఎర్రవాటి సాయిబాబా, ఉద్యోగులు ఉన్నారు.

ఘనంగా దత్త జయంతి



దేవునిపల్లిలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి



గాంధారి దత్త మందిరంలో ప్రవచనాలు ఇస్తున్న మహదేవ్ మహరాజ్

కామారెడ్డి అర్బన్/ గాంధారి/ ఎల్లారెడ్డి రూరల్/ సదాశివనగర్: జిల్లాలోని అన్ని దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలను భక్తులను శనివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని దేవునిపల్లిలో ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. గాంధారి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. గుడిమేట్ మహాదేవాలయం పీఠాధిపతి మహదేవ్ మహరాజ్ ప్రవచనాలు చేశారు. గౌరారంలో సీతారామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణ శివారులోని దత్తాశ్రమం, కళ్యాణి గ్రామంలోని దత్తాత్రేయుడి ఆలయంలో దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని శ్రీకృష్ణ మందిరంలో దత్త జయంతి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా స్వామి వారి రథాన్ని కృష్ణ మందిరం నుంచి జాతీయ రహదారి వరకు ఊరేగించారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామంలో..